బంధానికి బీటలు

మాది పవిత్ర బంధం.. లేదు లేదు మాది వసుధైక కుటుంబం.. మా బంధం విడదీయరానిది. ఈ మాటలు రెండు నెలల కిందట వినిపించాయి. రోజులు మారాయి. పవిత్ర బంధం బీటలువారింది. వసుధైక కుటుంబం ఒంటరవుతోంది. చివరకు ఇదెక్కడికి వెళ్తుందో తెలియని పరిస్థితి నెలకొంది.

- దక్షిణలో జనసేన టికెట్ ఆశించి భంగపడ్డ ఆశావహులు
- అట్టహాసంగా ప్రారంభమై మూతపడిన పార్టీ కార్యాలయాలు

డాబాగార్డెన్స్ : రెండు నెలల కిందట జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడితో రాజకీయ కుటుంబం ఏర్పరచుకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓడించేందుకే టీడీపీతో పొత్తు కుదుర్చుకున్నామని పవన్ కల్యాణ్ బాహాటంగానే చెప్పుకున్నారు. అదే సమయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఇరు పార్టీల నాయకులు మహారాణిపేటలో గల ఓ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో జనసేన పార్టీ నుంచి పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు.. పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి శివప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి గండి బాబ్జీతో పాటు నియోజకవర్గంలో గల పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు పాల్గొన్నారు. అంత వరకూ బాగానే ఉంది. ఆ సమావేశంలో ఇరు పార్టీల వారు ఎన్నో చెప్పారు. మాది పవిత్ర బంధమన్నారు. మా బంధం విడదీయరానిదని.. వసుధైక కుటుంబమంటూ చక్కటి మాటలు చెప్పారు. అదే సమయంలో ఏ పని చేసినా ఇద్దరం కలిసి చేస్తామన్నారు. అయితే ఇప్పుడు అభ్యర్థుల ప్రకటనతో ఆ బంధాలు దూరమవుతున్నాయి.

కోన తాతారావు ఎక్కడ?

సీఎం జగన్‌ని ఓడించాలన్న లక్ష్యంతో జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు ఆ సమావేశంలో ఏవేవో మాట్లాడేసారు. అయితే ఆ తర్వాత తెలుగుదేశం గానీ.. జనసేన గానీ నిర్వహిస్తున్న సమావేశాలు, కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం విశేషం. అంతన్నారు.. ఇంతన్నారు.. అదే సమావేశంలో తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జి కూడా పాల్గొన్నారు. జనసేన-టీడీపీ కలయికతో ఎంతో సంబరపడ్డారు. ఇరు పార్టీలో ఎవరికి టికెట్ ఇచ్చినా శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. ఆ రెండు పార్టీలతో పాటు బీజేపీ కూడా తోడైంది. పొత్తుల్లో భాగంగా దక్షిణ నియోజకవర్గం టికెట్ జనసేనకు కేటాయించారు. దక్షిణ నియోజకవర్గం టికెట్ టీడీపీకే కేటాయిస్తారని ఎంతో ఆశించిన గండి బాబ్జి కొంత నిరాశకు గురయ్యారు. పోని మాడుగులకు వెళ్లిపోదామని రెండో జాబితా కోసం గండి వేచి ఉన్నారు. చంద్రబాబునాయుడు గురువారం ప్రకటించిన రెండో జాబితాలో కూడా గండి పేరు లేదు. దీంతో ఆ పార్టీకి రాజీనామా చేసినట్టు సమాచారం. దీంతో దక్షిణ నియోజకవర్గంలో పవిత్ర బంధం దూరమైనట్టు కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది.


సాధిక్ ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయం

మూగబోయిన జనసేన పార్టీ కార్యాలయం..

దక్షిణ నియోజకవర్గ పరిధి లక్ష్మీటాకీస్ జంక్షన్ వద్ద జనసేన పార్టీ టికెట్ ఆశించిన స్వతంత్ర కార్పొరేటర్ మహ్మద్ సాధిక్ అందరికన్నా ముందుగానే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేశారు. అది కూడా పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు చేతుల మీదుగా. అంత వరకూ బాగానే ఉంది. తాజాగా.. దక్షిణ నియోజకవర్గం టికెట్ జనసేనకు కేటాయించినా.. ఇటీవలే పార్టీలో చేరిన వంశీకృష్ణకు టికెట్ కేటాయించడంతో మహ్మద్ సాధిక్ టికెట్ ఆశించి భంగపడినట్టయింది.

తాళిబొట్లు ఏమయ్యాయి..

దక్షిణ నియోజకవర్గం టికెట్ ఆశించిన మరో స్వతంత్ర కార్పొరేటర్ కందుల నాగరాజు కూడా ఆరేడు నెలల కిందటే పవన్ కల్యాణ్ వద్ద ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి జనసేన పార్టీ తరపున నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. తన సేవా కార్యక్రమాల్లో ఎంతో మంది వధువులకు తాళిబొట్లు, పట్టుచీరలు అందజేశారు. చివరకు దక్షిణ నియోజకవర్గం టికెట్ వంశీకృష్ణకు కేటాయించడంతో తన ప్రచార రథాలను ఇంట్లోకి తోసేసారు. ఎంతో మందికి సహృదయంతో అందజేసిన తాళిబొట్లు కూడా కందుల నాగరాజుకు న్యాయం చేయలేకపోయాయి.


టికెట్ ఆశించి భంగపడడంతో కందుల నాగరాజు ఇంట్లోకి వెళ్లిపోయిన జనసేన ప్రచార రథాలు

'మూగి' ఎక్కడ?

ఇటీవల పార్టీలో చేరిన వంశీ కృష్ణ, రెండు నెలల కిందట జనసేలో చేరిన మహ్మద్‌సాధిక్, ఆరు నెలల కిందట చేరిన కందుల నాగరాజు కన్నా పార్టీలో సీనియర్ నాయకుడిగా.. దక్షిణ నియోజకవర్గం జనసేన టికెట్ ఎప్పటి నుంచో ఆశించిన డాక్టర్ మూగి శ్రీనివాసరావు పరిస్థితి అగమ్యగోచరమైంది. పవన్ కల్యాణ్ నగర నడిబొడ్డున జగదాంబ జంక్షన్లో నిర్వహించిన బహిరంగ సభలో అన్నీ తానై కష్టపడ్డ మూగి శ్రీనివాసరావు కూడా టికెట్ ఆశించి చివరకు భంగపడ్డారు. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన తనకు టికెట్ వస్తుందని శ్రీనివాసరావు ఆశించినా అలా జరగలేదు.

పేదల కల నెరవేరేలా.. పట్టాల పంపిణీ


లక్ష్మీనగర్‌లో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న వాసుపల్లి సూర్య


లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ అప్పలరత్నం

మహారాణిపేట : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని 30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం అన్నారు. గురువారం సాలిపేట కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. అర్హులైన పేదలకు గత రెండు రోజుల్లో రెండు విడతల్లో 800 పట్టాలు ఇచ్చామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా ఇస్తామన్నారు. పేదల సంక్షేమం కోసమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు ఇన్‌చార్జి పెంటపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు దశమంతుల చిన్ని, మువ్వల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డు పరిధిలో..

డాబాగార్డెన్స్ : ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం గురువారం 33వ వార్డు పరిధి అల్లిపురం, బంగారమ్మమెట్ట, చిల్లా వారి వీధిలో జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకుడు పచ్చిరపల్లి రాము ఇంటింటికీ వెళ్లి పట్టాలు పంపిణీ చేసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డిని మరలా గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డికే ఓటేయాలని తెలిపారు. కార్యక్రమంలో పీవీఎస్ రెడ్డి, పి. ధర్మారావు, బంగారమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

బంగారుమెట్ట సచివాలయ పరిధిలో..

బంగారుమెట్ట సచివాలయ పరిధిలో 220 పట్టాలు పంపిణీ చేశారు. 173 మందికి రిజిస్ట్రేషన్ పట్టాలు అందించారు. మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం, జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, శ్రీను, కొల్లి సత్యవతి, దువ్వ గున్న, వెల్ఫేర్ సెక్రటరీ జగదీష్ పాల్గొన్నారు.

35వ వార్డులో..

జగదాంబ : పేదల సొంతింటి కల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి కుమారుడు సూర్య అన్నారు. గురువారం జీవీఎంసీ 35వ వార్డులో 206 ఉడ్‌యార్డు స్ట్రీట్, 207 వెలంపేట సచివాలయాలకు సంబంధించి 232 ఇళ్ల పట్టాలను పార్టీ వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుంటే సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రతి ఇంటికి సుపరిచితుడైన వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, రవికుమార్, గంగాధర్, నాగిరెడ్డి, రమణ, వినోద్, సంతోష్, దుర్గాప్రసాద్, మనోహర్, లక్ష్మణరావు గృహసారథులు, కన్వీనర్లు, బూత్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

చిలకపేటలో..

గురువారం జీవీఎంసీ 39వ వార్డు చిలకపేటలో జగనన్న ఇళ్ల పట్టాలను మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం పేదలకు అందజేశారు. రాష్ట్రంలో సీఎం జగన్ జనరంజక పాలన అందిస్తున్నారని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా ఆయనను, దక్షిణలో ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించుకోవాలన్నారు. పార్టీ సీనియర్ నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు, బూత్‌ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

27వ వార్డు శ్రీనగర్ సచివాలయంలో..

సీతమ్మధార : జీవీఎంసీ 27వ వార్డు శ్రీనగర్ సచివాలయంలో 141,143,144,145 సచివాలయాలకు సంబంధించి 218 మంది లబ్ధిదారులకు వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


27వ వార్డు శ్రీనగర్‌లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న నీలాపు సర్వేశ్వరరెడ్డి

స్వామి వివేకానంద సంస్థలో ఉచిత వైద్య సేవలు

డాబాగార్డెన్స్ : స్నేహ సంధ్య ఏజీకేర్ ఫౌండేషన్, స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య సేవలు అందించారు. ప్రతి నెలా రెండో గురువారం ఉచితంగా బీపీ, షుగర్ తనిఖీలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నారు. డాక్టర్ సూర్యతేజ పర్యవేక్షణలో పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సమయానికి మందులు వేసుకుంటూ, వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైద్య సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. సుమారు 50 మంది వరకు వైద్య శిబిరంలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో పుండరీకాక్షయ్య, ప్రసాద్‌నాయుడు, సుమతి, అనూష, మౌనిక, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


వైద్య సేవలందిస్తున్న డాక్టర్ తేజ

పలువురికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సాయం

మహారాణిపేట : గురువారం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ 12 మందికి రూ. 60 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో ఆయన కుమారుడు వాసుపల్లి సూర్య ద్వారా ఆయా కుటుంబాలకు సాయమందించారు. 30వ వార్డు కోడిపందాల వీధికి చెందిన బొడ్డు ఎల్లాజీకి, అప్పర్ రెల్లివీధికి చెందిన చెందనాల రామచంద్రరావుకు, కోడిపందాల వీధికి చెందిన వడ్డాది రోషిణికి, 37వ వార్డు పెయిందొరపేటకు చెందిన అనసవిల్లి శంకరమ్మకు, చింతపల్లి యస్వంత్ కుమార్‌కు, జబ్బర్‌తోటకు చెందిన కదిరి గురుమూర్తికి, జాలరిపేటకు చెందిన పిల్లా పైడమ్మకు, ప్రసాద్‌గార్డెన్స్‌కు చెందిన గుజ్జి సూర్యనారాయణకు, వెలంపేటకు చెందిన పోదేల శాంతకు, పండావీధికి చెందిన సిమ్మా వెంకయ్యమ్మకు, కల్లుపాకలకు చెందిన బొందల లోవరాజుకు, రామకృష్ణ వీధికి చెందిన కొణతాల రాజుకు వాసుపల్లి సూర్య రూ. 5 వేలు చొప్పున అందజేశారు. కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రోగులకు ఆర్థిక సాయం చేస్తున్న వాసుపల్లి తనయుడు సూర్య

టెన్త్ విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ

డాబాగార్డెన్స్ : స్థానిక ఎంజీఎం హైస్కూల్లో గురువారం పదో తరగతి పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్‌వీవీఎస్ నాగభూషణం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు ఏవీఆర్‌జే సత్యనారాయణ మాస్టారు చేతుల మీదుగా పూర్వ విద్యార్థులు డాక్టర్ ఉదయ్‌కుమార్, విద్యాసాగర్, రవి వర్మ, శ్రీనివాస్ పాల్గొని పిల్లలకు హాల్ టికెట్లతో పాటు పరీక్షల కిట్లు అందజేశారు. పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు వచ్చిన వారికి రూ.5 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తానని ఏవీఆర్‌జే సత్యనారాయణ తెలిపారు. ఆ మొత్తాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. పూర్వ విద్యార్థి డాక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఇంటర్ చదివిస్తానని హామీ ఇచ్చారు. 1982-83 బ్యాచ్ విద్యార్థి రవి వర్మ మాట్లాడుతూ ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 8 వేల పారితోషికం అందజేస్తానన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సత్యనారాయణ మాస్టారును సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

డాబాగార్డెన్స్ : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిటు రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నరసింగరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు, పీవో డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మి, సీపీఎం నాయకులు ఆర్‌కేఎస్‌వీ కుమార్, జాప్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. యుగంధర్‌రెడ్డి, ఎన్‌యూజేఐ జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి నాగబోయిన నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఐడీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు టి. నానాజీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సత్యనారాయణ

పేదల ఆరోగ్యానికి.. జగనన్న భరోసా

పేదల కోసం సీఎం జగన్ తీర్చిదిద్దిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో మందికి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోంది. శిబిరంలో పరీక్షలు, మందులు, సేవలు ఉచితంగా పొందుతున్న ప్రజలు తమ కోసం ముఖ్యమంత్రి జగన్ ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని.. ఆయన హయాంలోనే పేదల బతుకులు బాగుపడ్డాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 36వ వార్డు బురుజుపేట సచివాలయ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన శిబిరంలో 400 మంది పాల్గొని ఉచిత సేవలు పొందారు. సీఎం జగన్ పేదల పక్షపాతి అని కొనియాడారు.

- బురుజుపేట డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో సురక్ష శిబిరం
- 400 మందికి వైద్య సేవలు


బురుజుపేటలోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన శిబిరానికి హాజరైన ప్రజలు

డాబాగార్డెన్స్ : జీవీఎంసీ 36వ వార్డు బురుజుపేట సచివాలయ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. సుమారు 400 మంది పరీక్షలు నిర్వహించుకోగా పలువురికి పరీక్షల అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. ప్రత్యేక వైద్యం కోసం పలువురిని వివిధ ఆస్పత్రులకు రిఫర్ చేశారు.

అందరికీ పరీక్షలు.. వైద్య సేవలు..

శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. 12 రకాల వైద్య సేవలు, 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు అందుబాటులో ఉంచారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమని వైద్యులు తెలిపారు.


నేత్ర పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

ఉదయం 9 గంటల నుంచే : శిబిరంలో ఉదయం 9 గంటల నుంచే వైద్యులు రోగులకు సేవలందించారు. శిబిరానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున రోగులు వచ్చారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం వైద్యులు హలీమా ప్రవీణ్, నేత్ర వైద్యుడు డాక్టర్ రాజు, జనరల్ మెడిసిన్ డాక్టర్ మహరాజా, గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీషతో పాటు స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొన్నారు.


ఆరోగ్య సురక్షలో మందుల కేంద్రం

అందుబాటులో అత్యవసర సేవలు..

బురుజుపేట డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రాథమిక వైద్యం నుంచి అత్యవసర వైద్య సేవల వరకు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా జనరల్ మెడిసిన్‌తో పాటు ఆర్థో, గైనిక్, స్కిన్, పల్మనాలజిస్ట్, ఈఎన్‌టీ, డెంటల్ తదితర అనారోగ్య సమస్యలకు ఇక్కడ వైద్య సేవలు అందుతున్నాయి. ఓపీ మొదలు, వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు అందజేస్తున్నారు. అవసరమైన వారికి శస్త్ర కిత్సలు కూడా చేస్తున్నారు. మరింత మెరుగైన వైద్యం అవసరమైన వారిని కార్పొరేట్ ఆస్పత్రులకు సిఫారసు చేస్తున్నారు.

ఎంతో మందికి ఉపయోగం..

ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా రంగిరీజువీధి, బురుజుపేట, చెంగల్రావుపేట, బుక్కావీధి, కదిరి దానప్ప వీధి, కనకమహాలక్ష్మి ఆలయ ప్రాంతం, సున్నపు వీధి, పంజా జంక్షన్, కొత్తరోడ్డు, రీడింగ్ రూమ్, కాదంబరి వీధి, గన్నేరు వీధి, గొల్లవీధి, జాలారిపేట ప్రాంతాల వాసులకు ఎంతో ఉపయుక్తంగా ఉంది.

అన్ని వేళల్లో వైద్య సేవలు..



బురుజుపేట డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీ పెరుగుతోంది. మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని రకాల వైద్య సేవలందిస్తున్నాం. ఉచితంగానే పరీక్షలు నిర్వహిస్తున్నాం. అత్యవసర కేసులు కూడా స్వీకరిస్తున్నాం. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సూచనల మేరకు ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం.

– డాక్టర్ హలీమా ప్రవీణ్, మెడికల్ ఆఫీసర్, బురుజుపేట, డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం

ఇది జగన్‌బాబు పుణ్యమే..

మాకు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే స్తోమత లేదు. అలా అని కేజీహెచ్‌కి వెళ్లి గంటల తరబడి క్యూలైన్లలో నిలబడలేం. అక్కడి వైద్య పరీక్షల కోసం రోజుల తరబడి తిరగలేకపోతున్నాం. జగన్‌బాబు పుణ్యమా అని నేరుగా మా ఇళ్ల వద్దే మంచి వైద్యం అందుతోంది. మంచి మందులిస్తున్నారు.

– కె సుధాకర్, బురుజుపేట

మా వార్డులోనే వైద్య సేవలు..

మా వార్డులోనే వైద్య సేవలందుతున్నాయి. ఏ మాత్రం ఆరోగ్యం బాగులేకున్నా సమీపంలోనే ఉన్న ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రానికి వస్తున్నాం. ఇక్కడి సిబ్బంది కూడా మాతో మంచిగా ఉంటున్నారు. వైద్యులు బాగా చూస్తున్నారు. పైసా ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నారంటే అది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దయ వల్లే.

– రమణమ్మ, రంగిరీజువీధి.

లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన తప్పనిసరి


మాట్లాడుతున్న మీడియా విస్తరణాధికారి నాగేశ్వరరావు

మహారాణిపేట : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా మీడియా విస్తరణ అధికారి (డెమో) బి.నాగేశ్వరరావు అన్నారు. గురువారం రేసవానిపాలెంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో వివిధ ఆస్పత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. 15న అగనంపూడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రాక్టికల్ శిక్షణ జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కె.ధర్మేంద్ర, ఐ.మనోరమ, మణికుమారి పాల్గొన్నారు.

మార్క్స్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

డాబాగార్డెన్స్ : సోషలిస్ట్ సమాజం కోసం కారల్ మార్క్స్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు పేర్కొన్నారు. గొప్ప తత్వవేత్త కారల్ మార్క్స్ 141వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్ (సీపీఐ కార్యాలయం)లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్క్స్ ఆదర్శాలు నేటి తరం కమ్యూనిస్టులు అనుసరించాలని, అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అత్తిలి విమల, కసిరెడ్డి సత్యనారాయణ, జీఎస్‌జే అచ్యుతరావు, పి. చంద్రశేఖర్, ఎస్‌కే రెహ్మాన్, కాసులరెడ్డి, శ్రీనివాస్, సూరిబాబు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆకట్టుకున్న చిన్నారుల వైజ్ఞానిక ప్రదర్శన


తాము రూపొందించినప్రాజెక్టులతో చిన్నారులు

డాబాగార్డెన్స్ : శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గంలో గల శ్రీకాశ్యప్ విద్యానికేతన్‌లో చిన్నారులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. సైన్స్ ఫెయిర్‌లో దేశభక్తి, ఆరోగ్యం, పర్యావరణం, విశాఖపట్నం రైల్వేస్టేషన్, ఆర్కేబీచ్, విశాఖలో గల ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, డ్రైనేజీ వ్యవస్థ నమూనాలు రూపొందించారు. పాఠశాల కరస్పాండెంట్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ 400 మంది పిల్లలు, 10 మంది మెంటార్స్ సహాయంతో 250 ప్రాజెక్టులు వారం రోజుల్లో రూపొందించారని అభినందించారు.

అవగాహనతో కిడ్నీ వ్యాధులు దూరం


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు

సీతమ్మధార : కిడ్నీ వ్యాధుల పట్ల ప్రతి ఏడాది మార్చి 2వ గురువారం అవగాహన కల్పిస్తున్నట్లు డాక్టర్ వర్మ తెలిపారు. ద్వారకానగర్‌లోని ఆసియాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కిడ్నీవ్యాధి బారిన పడిన వారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని మందులు వాడాలన్నారు. ఏఐఎన్‌ఏయూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అమిత్ సాప్లే, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ ఉదయ్ గజారే, డాక్టర్ శ్యాం పేరి తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో చెత్త కనిపిస్తే చర్యలు


31వ వార్డు చాకలివీధిలో చెత్త ఎత్తిస్తున్న జెడ్సీ ప్రసాదరావు

జగదాంబ : వీధుల్లో చెత్త కనిపిస్తే చర్యలు తీసుకుంటానని జీవీఎంసీ జోన్-4 కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు అన్నారు. గురువారం జీవీఎంసీ 31వ వార్డులో వీధులను పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యాబాగ్‌లోని చాకలిపేటలో చెత్త కుప్పలు చూసిన ఆయన అక్కడికక్కడే సిబ్బందితో చెత్త ఎత్తించారు. ప్రాముఖ్యత కలిగిన జగదాంబ వంటి ప్రాంతాన్ని ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఉదయం ఆరు గంటలకు క్లాప్ వాహనాలు వార్డుల్లో చెత్త సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కామేష్‌రెడ్డి, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

రెల్లి కమ్యూనిటీ భవన నిర్మాణానికి వాసుపల్లి విరాళం


సామాజిక భవన నిర్మాణానికి విరాళం అందజేస్తున్న వాసుపల్లి

డాబాగార్డెన్స్ : జీవీఎంసీ 36వ వార్డులో రెల్లి కులస్తుల సామాజిక భవనానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తన సొంత నిధుల నుంచి రూ.లక్ష విరాళం అందజేశారు. ఆశీల్‌మెట్టలో గల కార్యాలయంలో గురువారం వార్డు కార్పొరేటర్ మేరీజోన్స్, వార్డు నాయకుడు మాసిపోగు రాజు సమక్షంలో ఆ మొత్తాన్ని రంగిరీజువీధి భీమ్‌రావ్ రామోజీ రెల్లి యువజన సేవా సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా గణేష్‌కుమార్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ఎన్ని పార్టీలు జతకట్టినా ఎగిరేది వైఎస్సార్‌సీపీ జెండా మాత్రమేనన్నారు.

రైతుల పోరాటానికి సంఘీభావం

సీతమ్మధార : ఢిల్లీలోని రామ్‌లల్లా మైదానంలో లక్షలాది మంది రైతులు చేస్తున్న పోరాటానికి సీఐటీయూ మద్దతు తెలుపుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నర్సింగరావు అన్నారు. గురువారం జీవీఎంసీ గాంధీ పార్కులో సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలు నరేంద్రమోదీ ప్రభుత్వం చేపడుతోందని ధ్వజమెత్తారు.

క్లుప్తంగా

ఆకట్టుకున్న చిన్నారుల వైజ్ఞానిక ప్రదర్శన



తాము రూపొందించినప్రాజెక్టులతో చిన్నారులు

దాబాగార్డెన్స్‌ : శాస్త్రవేత్త ఐన్‌స్టీన్‌ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గంలో గల శ్రీకాశ్యప్‌ విద్యానికేతన్‌లో చిన్నారులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. సైన్స్‌ ఫెయిర్‌లో దేశభక్తి, ఆరోగ్యం, పర్యావరణం, విశాఖపట్నం రైల్వేస్టేషన్‌, ఆర్కేబీచ్‌, విశాఖలో గల ఫ్లైఓవర్‌ బ్రిడ్జిలు, డ్రైనేజీ వ్యవస్థ నమూనాలు రూపొందించారు. పాఠశాల కరస్పాండెంట్‌ కె. శ్రీనివాస్‌ మాట్లాడుతూ 400 మంది పిల్లలు, 10 మంది మెంటార్స్‌ సహాయంతో 250 ప్రాజెక్టులు వారం రోజుల్లో రూపొందించారని అభినందించారు.

అవగాహనతో కిడ్నీ వ్యాధులు దూరం



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు

సీతమ్మధార : కిడ్నీ వ్యాధుల పట్ల ప్రతి ఏడాది మార్చి 2వ గురువారం అవగాహన కల్పిస్తున్నట్లు డాక్టర్‌ వర్మ తెలిపారు. ద్వారకానగర్‌లోని ఆసియాన్‌ ఇనిస్టిట్యూట్‌ ఆఫ్‌ నెఫ్రాలజీ, యూరాలజీ సూపర్‌ స్పెషాలిటీ ఆస్పత్రిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కిడ్నీవ్యాధి బారిన పడిన వారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని మందులు వాడాలన్నారు. ఏఐఎన్‌ఏయూ ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ అమిత్‌ సాప్లే, మెడికల్‌ సూపరింటెండెంట్‌ డాక్టర్‌ పి.శ్రీధర్‌, డాక్టర్‌ ఉదయ్‌ గజారే, డాక్టర్‌ శ్యాం పేరి తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో చెత్త కనిపిస్తే చర్యలు



31వ వార్డు చాకలివీధిలో చెత్త ఎత్తిస్తున్న జెడ్సీ ప్రసాదరావు

జగదాంబ : వీధుల్లో చెత్త కనిపిస్తే చర్యలు తీసుకుంటానని జీవీఎంసీ జోన్‌-4 కమిషనర్‌ పీవీవీడీ ప్రసాదరావు అన్నారు. గురువారం జీవీఎంసీ 31వ వార్డులో వీధులను పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యాబాగ్‌లోని చాకలిపేటలో చెత్త కుప్పలు చూసిన ఆయన అక్కడికక్కడే సిబ్బందితో చెత్త ఎత్తించారు. ప్రాముఖ్యత కలిగిన జగదాంబ వంటి ప్రాంతాన్ని ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఉదయం ఆరు గంటలకు క్లాప్‌ వాహనాలు వార్డుల్లో చెత్త సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ కామేష్‌రెడ్డి, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

రెల్లి కమ్యూనిటీ భవన నిర్మాణానికి వాసుపల్లి విరాళం



సామాజిక భవన నిర్మాణానికి విరాళం అందజేస్తున్న వాసుపల్లి

దాబాగార్డెన్స్‌ : జీవీఎంసీ 36వ వార్డులో రెల్లి కులస్తుల సామాజిక భవనానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ తన సొంత నిధుల నుంచి రూ.లక్ష విరాళం అందజేశారు. ఆశీల్‌మెట్టలో గల కార్యాలయంలో గురువారం వార్డు కార్పొరేటర్‌ మేరీజోన్స్‌, వార్డు నాయకుడు మాసిపోగు రాజు సమక్షంలో ఆ మొత్తాన్ని రంగిరీజువీధి భీమ్‌రావ్‌ రామోజీ రెల్లి యువజన సేవా సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా గణేష్‌కుమార్‌ మాట్లాడుతూ పుట్టి పెరిగిన నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ఎన్ని పార్టీలు జతకట్టినా ఎగిరేది వైఎస్సార్‌సీపీ జెండా మాత్రమేనన్నారు.

రైతుల పోరాటానికి సంఘీభావం

సీతమ్మధార : ఢిల్లీలోని రామ్‌లల్లా మైదానంలో లక్షలాది మంది రైతులు చేస్తున్న పోరాటానికి సీఐటీయూ మద్దతు తెలుపుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్‌. నర్సింగరావు అన్నారు. గురువారం జీవీఎంసీ గాంధీ పార్కులో సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలు నరేంద్రమోదీ ప్రభుత్వం చేపడుతోందని ధ్వజమెత్తారు.

బంధానికి బీటలు

మాది పవిత్ర బంధం.. లేదు లేదు మాది వసుధైక కుటుంబం.. మా బంధం విడదీయరానిది. ఈ మాటలు రెండు నెలల కిందట వినిపించాయి. రోజులు మారాయి. పవిత్ర బంధం బీటలువారింది. వసుధైక కుటుంబం ఒంటరవుతోంది. చివరకు ఇదెక్కడికి వెళ్తుందో తెలియని పరిస్థితి నెలకొంది.

- దక్షిణలో జనసేన టికెట్‌ ఆశించి భంగపడ్డ ఆశావహులు
- అట్టహాసంగా ప్రారంభమై మూతపడిన పార్టీ కార్యాలయాలు

దాబాగార్డెన్స్‌ : రెండు నెలల కిందట జనసేన పార్టీ అధినేత పవన్‌ కల్యాణ్‌.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడితో రాజకీయ కుటుంబం ఏర్పరచుకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓడించేందుకే టీడీపీతో పొత్తు కుదుర్చుకున్నామని పవన్‌ కల్యాణ్‌ బాహాటంగానే చెప్పుకున్నారు. అదే సమయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఇరు పార్టీల నాయకులు మహారాణిపేటలో గల ఓ ఫంక్షన్‌ హాల్లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో జనసేన పార్టీ నుంచి పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు.. పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి శివప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి గండి బాబ్జీతో పాటు నియోజకవర్గంలో గల పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు పాల్గొన్నారు. అంత వరకూ బాగానే ఉంది. ఆ సమావేశంలో ఇరు పార్టీల వారు ఎన్నో చెప్పారు. మాది పవిత్ర బంధమన్నారు. మా బంధం విడదీయరానిదని.. వసుధైక కుటుంబమంటూ చక్కటి మాటలు చెప్పారు. అదే సమయంలో ఏ పని చేసినా ఇద్దరం కలిసి చేస్తామన్నారు. అయితే ఇప్పుడు అభ్యర్థుల ప్రకటనతో ఆ బంధాలు దూరమవుతున్నాయి.

కోన తాతారావు ఎక్కడ?

సీఎం జగన్‌ని ఓడించాలన్న లక్ష్యంతో జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు ఆ సమావేశంలో ఏవేవో మాట్లాడేసారు. అయితే ఆ తర్వాత తెలుగుదేశం గానీ.. జనసేన గానీ నిర్వహిస్తున్న సమావేశాలు, కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం విశేషం. అంతన్నారు.. ఇంతన్నారు.. అదే సమావేశంలో తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జి కూడా పాల్గొన్నారు. జనసేన-టీడీపీ కలయికతో ఎంతో సంబరపడ్డారు. ఇరు పార్టీలో ఎవరికి టికెట్‌ ఇచ్చినా శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. ఆ రెండు పార్టీలతో పాటు బీజేపీ కూడా తోడైంది. పొత్తుల్లో భాగంగా దక్షిణ నియోజకవర్గం



సాధిక్‌ ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయం

టికెట్‌ జనసేనకు కేటాయించారు. దక్షిణ నియోజకవర్గం టికెట్‌ టీడీపీకే కేటాయిస్తారని ఎంతో ఆశించిన గండి బాబ్జి కొంత నిరాశకు గురయ్యారు. పోని మాడుగులకు వెళ్లిపోదామని రెండో జాబితా కోసం గండి వేచి ఉన్నారు. చంద్రబాబునాయుడు గురువారం ప్రకటించిన రెండో జాబితాలో కూడా గండి పేరు లేదు. దీంతో ఆ పార్టీకి రాజీనామా చేసినట్టు సమాచారం. దీంతో దక్షిణ నియోజకవర్గంలో పవిత్ర బంధం దూరమైనట్టు కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది.

మూగబోయిన జనసేన పార్టీ కార్యాలయం..

దక్షిణ నియోజకవర్గ పరిధి లక్ష్మీటాకీస్‌ జంక్షన్‌ వద్ద జనసేన పార్టీ టికెట్‌ ఆశించిన స్వతంత్ర కార్పొరేటర్‌ మహ్మద్‌ సాధిక్‌ అందరికన్నా ముందుగానే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేశారు. అది కూడా పవన్‌ కల్యాణ్‌ సోదరుడు నాగబాబు చేతుల మీదుగా. అంత వరకూ బాగానే ఉంది. తాజాగా.. దక్షిణ నియోజకవర్గం టికెట్‌ జనసేనకు కేటాయించినా.. ఇటీవలే పార్టీలో చేరిన వంశీకృష్ణకు టికెట్‌ కేటాయించడంతో మహ్మద్‌ సాధిక్‌ టికెట్‌ ఆశించి భంగపడినట్టయింది.

తాళిబొట్లు ఏమయ్యాయి..

దక్షిణ నియోజకవర్గం టికెట్‌ ఆశించిన మరో స్వతంత్ర కార్పొరేటర్‌ కందుల నాగరాజు కూడా ఆరేడు నెలల కిందటే పవన్‌ కల్యాణ్‌ వద్ద ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి జనసేన పార్టీ తరపున నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ టికెట్‌ కోసం ప్రయత్నాలు చేశారు. తన సేవా కార్యక్రమాల్లో ఎంతో మంది



టికెట్‌ ఆశించి భంగపడడంతో కందుల నాగరాజు ఇంట్లోకి వెళ్లిపోయిన జనసేన ప్రచార రథాలు

వధువులకు తాళిబొట్లు, పట్టుచీరలు అందజేశారు. చివరకు దక్షిణ నియోజకవర్గం టికెట్‌ వంశీకృష్ణకు కేటాయించడంతో తన ప్రచార రథాలను ఇంట్లోకి తోసేసారు. ఎంతో మందికి సహృదయంతో అందజేసిన తాళిబొట్లు కూడా కందుల నాగరాజుకు న్యాయం చేయలేకపోయాయి.

'మూగి' ఎక్కడ?

ఇటీవల పార్టీలో చేరిన వంశీ కృష్ణ, రెండు నెలల కిందట జనసేలో చేరిన మహ్మద్‌సాధిక్‌, ఆరు నెలల కిందట చేరిన కందుల నాగరాజు కన్నా పార్టీలో సీనియర్‌ నాయకుడిగా.. దక్షిణ నియోజకవర్గం జనసేన టికెట్‌ ఎప్పటి నుంచో ఆశించిన డాక్టర్‌ మూగి శ్రీనివాసరావు పరిస్థితి అగమ్యగోచరమైంది. పవన్‌ కల్యాణ్‌ నగర నడిబొడ్డున జగదాంబ జంక్షన్లో నిర్వహించిన బహిరంగ సభలో అన్నీ తానై కష్టపడ్డ మూగి శ్రీనివాసరావు కూడా టికెట్‌ ఆశించి చివరకు భంగపడ్డారు. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన తనకు టికెట్‌ వస్తుందని శ్రీనివాసరావు ఆశించినా అలా జరగలేదు.

పేదల కల నెరవేరేలా.. పట్టాల పంపిణీ



లక్ష్మీనగర్‌లో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న వాసుపల్లి సూర్య



లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్‌ అప్పలరత్నం

మహారాణిపేట : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని 30వ వార్డు కార్పొరేటర్‌ కోడూరు అప్పలరత్నం అన్నారు. గురువారం సాలిపేట కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. అర్హులైన పేదలకు గత రెండు రోజుల్లో రెండు విడతల్లో 800 పట్టాలు ఇచ్చామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా ఇస్తామన్నారు. పేదల సంక్షేమం కోసమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు ఇన్‌చార్జి పెంటపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు దశమంతుల చిన్ని, మువ్వల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డు పరిధిలో..

దాబాగార్డెన్స్‌ : ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం గురువారం 33వ వార్డు పరిధి అల్లిపురం, బంగారమ్మమెట్ట, చిల్లా వారి వీధిలో జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకుడు పచ్చిరపల్లి రాము ఇంటింటికీ వెళ్లి పట్టాలు పంపిణీ చేసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని మరలా గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డికే ఓటేయాలని తెలిపారు. కార్యక్రమంలో పీవీఎస్‌ రెడ్డి, పి. ధర్మారావు, బంగారమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

బంగారుమెట్ట సచివాలయ పరిధిలో..

బంగారుమెట్ట సచివాలయ పరిధిలో 220 పట్టాలు పంపిణీ చేశారు. 173 మందికి రిజిస్ట్రేషన్‌ పట్టాలు అందించారు. మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం, జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్‌, శ్రీను, కొల్లి సత్యవతి, దుప్ప గున్న, వెల్ఫేర్‌ సెక్రటరీ జగదీష్‌ పాల్గొన్నారు.

35వ వార్డులో..

జగదాంబ : పేదల సొంతింటి కల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి కుమారుడు సూర్య అన్నారు. గురువారం జీవీఎంసీ 35వ వార్డులో 206 ఉడ్‌యార్డు స్ట్రీట్‌, 207 వెలంపేట సచివాలయాలకు సంబంధించి 232 ఇళ్ల పట్టాలను పార్టీ వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుంటే సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రతి ఇంటికి సుపరిచితుడైన వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్టీ సీనియర్‌ నాయకలు సుబ్రహ్మణ్యం, రవికుమార్‌, గంగాధర్‌, నాగిరెడ్డి, రమణ, వినోద్‌, సంతోష్‌, దుర్గాప్రసాద్‌, మనోహర్‌, లక్ష్మణరావు గృహసారథులు, కన్వీనర్లు, బూత్‌ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

చిలకపేటలో..

గురువారం జీవీఎంసీ 39వ వార్డు చిలకపేటలో జగనన్న ఇళ్ల పట్టాలను మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం పేదలకు అందజేశారు. రాష్ట్రంలో సీఎం జగన్‌ జనరంజక పాలన అందిస్తున్నారని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా ఆయనను, దక్షిణలో ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించుకోవాలన్నారు. పార్టీ సీనియర్‌ నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు, బూత్‌ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

27వ వార్డు శ్రీనగర్‌ సచివాలయంలో..

సీతమ్మధార : జీవీఎంసీ 27వ వార్డు శ్రీనగర్‌ సచివాలయంలో 141,143,144,145 సచివాలయాలకు సంబంధించి 218 మంది లబ్ధిదారులకు వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



27వ వార్డు శ్రీనగర్‌లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న నీలాపు సర్వేశ్వరరెడ్డి

స్వామి వివేకానంద సంస్థలో ఉచిత వైద్య సేవలు

దాబాగార్డెన్స్‌ : స్నేహ సంధ్య ఏజీకేర్‌ ఫౌండేషన్‌, స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య సేవలు అందించారు. ప్రతి నెలా రెండో గురువారం ఉచితంగా బీపీ, షుగర్‌ తనిఖీలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నారు. డాక్టర్‌ సూర్యతేజ పర్యవేక్షణలో పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్‌ తేజ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సమయానికి మందులు వేసుకుంటూ, వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైద్య సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. సుమారు 50 మంది వరకు వైద్య శిబిరంలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో పుండరీకాక్షయ్య, ప్రసాద్‌నాయుడు, సుమతి, అనూష, మౌనిక, కిరణ్‌ తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలందిస్తున్న డాక్టర్‌ తేజ

పలువురికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సాయం

మహారాణిపేట : గురువారం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ 12 మందికి రూ. 60 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో ఆయన కుమారుడు వాసుపల్లి సూర్య ద్వారా ఆయా కుటుంబాలకు సాయమందించారు. 30వ వార్డు కోడిపంధాల వీధికి చెందిన బొడ్డు ఎల్లాజీకి, అప్పర్‌ రెల్లివీధికి చెందిన చెందనాల రామచంద్రరావుకు, కోడిపందాల వీధికి చెందిన వడ్డాది రోషిణికి, 37వ వార్డు పెయిందొరపేటకు చెందిన అనసవిల్లి శంకరమ్మకు, చింతపల్లి యస్వంత్‌ కుమార్‌కు, జబ్బర్‌తోటకు చెందిన కదిరి గురుమూర్తికి, జాలరిపేటకు చెందిన పిల్లా పైడమ్మకు, ప్రసాద్‌గార్డెన్స్‌కు చెందిన గుజ్జి సూర్యనారాయణకు, వెలంపేటకు చెందిన పోదేల శాంతకు, పండావీధికి చెందిన సిమ్మా వెంకయ్యమ్మకు, కల్లుపాకలకు చెందిన బొందల లోవరాజుకు, రామకృష్ణ వీధికి చెందిన కొణతాల రాజుకు వాసుపల్లి సూర్య రూ. 5 వేలు చొప్పున అందజేశారు. కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సీనియర్‌ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రోగులకు ఆర్థిక సాయం చేస్తున్న వాసుపల్లి తనయుడు సూర్య

టెన్త్‌ విద్యార్థులకు హాల్‌ టికెట్ల పంపిణీ

దాబాగార్డెన్స్‌ : స్థానిక ఎంజీఎం హైస్కూల్లో గురువారం పదో తరగతి పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులకు హాల్‌ టికెట్లు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్‌వీవీఎస్‌ నాగభూషణం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు ఏవీఆర్‌జే సత్యనారాయణ మాస్టారు చేతుల మీదుగా పూర్వ విద్యార్థులు డాక్టర్‌ ఉదయ్‌కుమార్‌, విద్యాసాగర్‌, రవి వర్మ, శ్రీనివాస్‌ పాల్గొని పిల్లలకు హాల్‌ టికెట్లతో పాటు పరీక్షల కిట్లు అందజేశారు. పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు వచ్చిన వారికి రూ.5 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తానని ఏవీఆర్‌జే సత్యనారాయణ తెలిపారు. ఆ మొత్తాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. పూర్వ విద్యార్థి డాక్టర్‌ ఉదయ్‌కుమార్‌ మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఇంటర్‌ చదివిస్తానని హామీ ఇచ్చారు. 1982-83 బ్యాచ్‌ విద్యార్థి రవి వర్మ మాట్లాడుతూ ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 8 వేల పారితోషికం అందజేస్తానన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సత్యనారాయణ మాస్టారును సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

దాబాగార్డెన్స్‌ : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వీజేఎఫ్‌ ప్రెస్‌క్లబ్‌లో గురువారం లోకల్‌ న్యూస్‌ పేపర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో రౌండ్‌ టేబుల్‌ సమావేశం నిర్వహించారు. అసోసియేషన్‌ అధ్యక్షుడు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిటు రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్‌ నరసింగరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు, పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మి, సీపీఎం నాయకులు ఆర్‌కేఎస్‌వీ కుమార్‌, జాప్‌ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. యుగంధర్‌రెడ్డి, ఎన్‌యూజేఐ జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి నాగబోయిన నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఐడీజేఎస్‌ రాష్ట్ర అధ్యక్షుడు టి. నానాజీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సత్యనారాయణ

పేదల ఆరోగ్యానికి..
జగనన్న భరోసా

పేదల కోసం సీఎం జగన్‌ తీర్చిదిద్దిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో మందికి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోంది. శిబిరంలో పరీక్షలు, మందులు, సేవలు ఉచితంగా పొందుతున్న ప్రజలు తమ కోసం ముఖ్యమంత్రి జగన్‌ ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని.. ఆయన హయాంలోనే పేదల బతుకులు బాగుపడ్డాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 36వ వార్డు బురుజుపేట సచివాలయ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన శిబిరంలో 400 మంది పాల్గొని ఉచిత సేవలు పొందారు. సీఎం జగన్‌ పేదల పక్షపాతి అని కొనియాడారు.

- బురుజుపేట డాక్టర్‌ వైఎస్సార్‌ పట్టణ ఆరోగ్య కేంద్రంలో సురక్ష శిబిరం
- 400 మందికి వైద్య సేవలు

దాబాగార్డెన్స్‌ : జీవీఎంసీ 36వ వార్డు బురుజుపేట సచివాలయ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. సుమారు 400 మంది పరీక్షలు నిర్వహించుకోగా పలువురికి పరీక్షల అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. ప్రత్యేక వైద్యం కోసం పలువురిని వివిధ ఆస్పత్రులకు రిఫర్‌ చేశారు.

అందరికీ పరీక్షలు.. వైద్య సేవలు..

శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. 12 రకాల వైద్య సేవలు, 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు అందుబాటులో ఉంచారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమని వైద్యులు తెలిపారు.



నేత్ర పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

ఉదయం 9 గంటల నుంచే : శిబిరంలో ఉదయం 9 గంటల నుంచే వైద్యులు రోగులకు సేవలందించారు. శిబిరానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున రోగులు వచ్చారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం వైద్యులు హలీమా ప్రవీణ్‌, నేత్ర వైద్యుడు డాక్టర్‌ రాజు, జనరల్‌ మెడిసిన్‌ డాక్టర్‌ మహరాజా, గైనకాలజిస్ట్‌ డాక్టర్‌ శిరీషతో పాటు స్పెషలిస్ట్‌ వైద్యులు పాల్గొన్నారు.



బురుజుపేటలోని డాక్టర్‌ వైఎస్సార్‌ పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన శిబిరానికి హాజరైన ప్రజలు



ఆరోగ్య సురక్షలో మందుల కేంద్రం

అందుబాటులో అత్యవసర సేవలు..

బురుజుపేట డాక్టర్‌ వైఎస్సార్‌ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రాథమిక వైద్యం నుంచి అత్యవసర వైద్య సేవల వరకు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా జనరల్‌ మెడిసిన్‌తో పాటు ఆర్థో, గైనిక్‌, స్కిన్‌, పల్మనాలజిస్ట్‌, ఈఎన్‌టీ, డెంటల్‌ తదితర అనారోగ్య సమస్యలకు ఇక్కడ వైద్య సేవలు అందుతున్నాయి. ఓపీ మొదలు, వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు అందజేస్తున్నారు. అవసరమైన వారికి శస్త్ర కిత్సలు కూడా చేస్తున్నారు. మరింత మెరుగైన వైద్యం అవసరమైన వారిని కార్పొరేట్‌ ఆస్పత్రులకు సిఫారసు చేస్తున్నారు.

ఎంతో మందికి ఉపయోగం..

ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా రంగిరీజువీధి, బురుజుపేట, చెంగల్రావుపేట, బుక్కావీధి, కదిరి దానప్ప వీధి, కనకమహాలక్ష్మి ఆలయ ప్రాంతం, సున్నపు వీధి, పంజా జంక్షన్‌, కొత్తరోడ్డు, రీడింగ్‌ రూమ్‌, కాదంబరి వీధి, గన్నేరు వీధి, గొల్లవీధి, జాలారిపేట ప్రాంతాల వాసులకు ఎంతో ఉపయుక్తంగా ఉంది.

అన్ని వేళల్లో వైద్య సేవలు..



బురుజుపేట డాక్టర్‌ వైఎస్సార్‌ ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీ పెరుగుతోంది. మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని రకాల వైద్య సేవలందిస్తున్నాం. ఉచితంగానే పరీక్షలు నిర్వహిస్తున్నాం. అత్యవసర కేసులు కూడా స్వీకరిస్తున్నాం. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సూచనల మేరకు ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం.

– డాక్టర్‌ హలీమా ప్రవీణ్‌, మెడికల్‌ ఆఫీసర్‌, బురుజుపేట, డాక్టర్‌ వైఎస్సార్‌ పట్టణ ఆరోగ్య కేంద్రం

ఇది జగన్‌బాబు పుణ్యమే..

మాకు ప్రైవేట్‌ ఆస్పత్రులకు వెళ్లే స్తోమత లేదు. అలా అని కేజీహెచ్‌కి వెళ్లి గంటల తరబడి క్యూలైన్లలో నిలబడలేం. అక్కడి వైద్య పరీక్షల కోసం రోజుల తరబడి తిరగలేకపోతున్నాం. జగన్‌బాబు పుణ్యమా అని నేరుగా మా ఇళ్ల వద్దే మంచి వైద్యం అందుతోంది. మంచి మందులిస్తున్నారు.

– కె సుధాకర్‌, బురుజుపేట

మా వార్డులోనే వైద్య సేవలు..

మా వార్డులోనే వైద్య సేవలందుతున్నాయి. ఏ మాత్రం ఆరోగ్యం బాగులేకున్నా సమీపంలోనే ఉన్న ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రానికి వస్తున్నాం. ఇక్కడి సిబ్బంది కూడా మాతో మంచిగా ఉంటున్నారు. వైద్యులు బాగా చూస్తున్నారు. పైసా ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నారంటే అది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దయ వల్లే.

– రమణమ్మ, రంగిరీజువీధి.

లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన తప్పనిసరి



మాట్లాడుతున్న మీడియా విస్తరణాధికారి నాగేశ్వరరావు

మహారాణిపేట : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా మీడియా విస్తరణ అధికారి (డెమో) బి.నాగేశ్వరరావు అన్నారు. గురువారం రేసవానిపాలెంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో వివిధ ఆస్పత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్‌ నర్సులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. 15న అగనంపూడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రాక్టికల్‌ శిక్షణ జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కె.ధర్మేంద్ర, ఐ.మనోరమ, మణికుమారి పాల్గొన్నారు.

మార్క్స్‌ స్ఫూర్తితో ముందుకు సాగాలి

దాబాగార్డెన్స్‌ : సోషలిస్ట్‌ సమాజం కోసం కారల్‌ మార్క్స్‌ స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు పేర్కొన్నారు. గొప్ప తత్వవేత్త కారల్‌ మార్క్స్‌ 141వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌ (సీపీఐ కార్యాలయం)లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్క్స్‌ ఆదర్శాలు నేటి తరం కమ్యూనిస్టులు అనుసరించాలని, అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అత్తిలి విమల, కసిరెడ్డి సత్యనారాయణ, జీఎస్‌జే అచ్యుతరావు, పి. చంద్రశేఖర్‌, ఎస్‌కే రెహ్మాన్‌, కాసులరెడ్డి, శ్రీనివాస్‌, సూరిబాబు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.